విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 01 మార్చి 2024 8 పేజీలు

ఒంగోలు పార్లమెంట్ నుంచి రాఘవరెడ్డి పోటీ?

- వైసీపీపై యుద్ధానికి సిద్ధమవుతున్న 'మాగుంట'
- 2న మాగుంట టీడీపీలో చేరే అవకాశం
- అనుచరులతో ప్రత్యేక భేటీలు
- టీడీపీలోకి చేరేందుకు లైన్ క్లియర్
- లోకేష్‌తో కలిసి జిల్లా వ్యాప్తంగా పర్యటించే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి ఈ నెల 2వ తేదీన తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. ఇందుకు సంబంధించి లైన్ క్లియర్ అయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాగుంట తెలుగుదేశం పార్టీలో చేరి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తన కుమారుడు రాఘవరెడ్డిని రంగంలోకి దించనున్నారు. వైసీపీలో ఎదుర్కొన్న అవమానాలకు ప్రతీకారంగా వైసీపీపై యుద్ధానికి మాగుంట సిద్ధమయ్యారు. ఇప్పటికే వారి అనుచరులతో ప్రత్యేక భేటీ అయ్యారు. ఒంగోలులోని తన కార్యాలయంతో పాటు పట్టణంలో ఉన్న వైసీపీ జెండాలను వైసీపీ ఫ్లెక్సీలను తొలగించారు. ఎక్కడెక్కడ జగన్మోహన్‌రెడ్డి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ఎక్కడెక్కడ ఉన్నవో వాటన్నింటిని తొలగించారు. ప్రస్తుతానికి ఏ రాజకీయ పార్టీ ఫోటో లేకుండా కొత్త ఫ్లెక్సీలను కొత్త రంగులను రాం నగర్‌లోని తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 2వ తేదీన మంచి ముహూర్తం ఉన్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడును కలిసి ఆయన సమక్షంలో మాగుంట తన తనయుడు రాఘవరెడ్డితో పాటు మాగుంటతో కలిసొచ్చే వారిని కలుపుకొని తెలుగుదేశం తీర్థం పుచ్చుకోనున్నారు.

మాగుంట ప్రయాణం :

మాగుంట శ్రీనివాసరెడ్డి ప్రకాశం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో ఒకరు. వీరి కుటుంబం గత 33 ఏళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉంది. మాగుంట సుబ్బరామిరెడ్డి మరణ అనంతరం ఆయన భార్య మాగుంట పార్వతమ్మ రాజకీయాల్లోకి ప్రవేశించారు. వారి వారసునిగా శ్రీనివాసరెడ్డి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎంపీగాను, ఎమ్మెల్యేగాను, ఎంఎల్‌సి గాను పనిచేశారు. 1998, 2004, 2009లో ఒంగోలు ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. 2014లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. 2017లో తెలుగుదేశం పార్టీ నుంచి స్థానిక సంస్థల తరపున ఎంఎల్‌సిగా పోటీ చేసి గెలుపొందారు. 2019లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్ సీపీ తరపున ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2020 నుంచి 2024 వరకు మాగుంట వైసీపీలో ఇమడలేకపోయారు. ఎంపీగా ఉన్నప్పటికీ జగన్మోహన్‌రెడ్డి మాగుంటను అడుగడుగునా అవమానిస్తూ వచ్చారు. దీనికి కారణం మిగతా 2 లో ...

3 నుంచి 5వరకు లోకేష్ పర్యటన

- ఒంగోలు పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో సభలు
- ఏర్పాట్లలో నిమగ్నమైన టీడీపీ శ్రేణులు
- లోకేష్‌తో కలిసి మాగుంట పర్యటించే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 3 నుంచి 5వ తేది వరకు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. శంఖారావం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నారా లోకేష్ అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న విషయం విధితమే. దీనిలో భాగంగానే జిల్లాలో మూడు రోజుల పాటు యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, దర్శి, ఒంగోలు, కొండేపి, కనిగిరి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో లోకేష్ పాల్గొని ప్రసంగిస్తారు. బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు. 3వ తేదీన ఉదయం యర్రగొండపాలెం, మధ్యాహ్నం గిద్దలూరు, సాయంత్రం మార్కాపురం బహిరంగ సభల్లో పాల్గొని రాత్రికి దర్శిలో నిద్ర చేయనున్నారు. 4వ తేది ఉదయం దర్శిలో బహిరంగ సభలో పాల్గొని మధ్యాహ్నం ఒంగోలు, సాయంత్రం కొండేపి బహిరంగ సభల్లో పాల్గొని రాత్రికి కందుకూరు బస చేయనున్నారు. 5వ తేది ఉదయం కందుకూరు బహిరంగసభలో పాల్గొని మధ్యాహ్నం కనిగిరి, సాయంత్రానికి నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో బహిరంగ సభకు హాజరు కానున్నారు. లోకేష్ పర్యటన సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని బహిరంగ సభల ఏర్పాట్లలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు నిమగ్నమయ్యారు. ఇప్పటికే సభ జరిగే ప్రాంతాలను పరిశీలించారు. వేలాదిమంది జన సమీకరణపై దృష్టి సారించారు. నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లలో మునిగి మిగతా 2 లో ...

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

- భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాలి.
- ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ డి సర్దార్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, వేల సంఖ్యలో పేరుకుపోయిన పెండింగ్ క్లెయిమ్స్‌ను పరిష్కరించాలని, ఈ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోల్లో చేర్చాలని ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌డి సర్దార్ డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలులో కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ వద్ద భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి సుమారు 1200 కోట్లకు పైగా కార్మికుల సొమ్మును ప్రభుత్వ ఖజానాకు మళ్ళించుకుని భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డుద్వారా అనేక సౌకర్యాలు పొందుతుంటే మిగతా 2 లో ...

చీరాల టీడీపీ సీటుకు తిరువీధుల..?

విశాలాంధ్ర - చీరాల :

చేనేత సామాజికవర్గం అత్యధికంగా ఉన్న చీరాలలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చేనేతలకు అసెంబ్లీ టికెట్ కేటాయించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. చేనేత సామాజిక వర్గం అత్యధికంగా ఉన్న మంగళగిరిలో నారా లోకేష్ పోటీలో నిలుస్తుండగా చీరాలలో కూడా చేనేత సామాజికవర్గం అధికంగా ఉన్న చీరాలలో చేనేత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు టికెట్ కేటాయించే యోచనలో ఉన్న టీడీపీ మంగళగిరికి చెందిన వ్యాపార దిగ్గజం తిరువీధుల శ్రీనివాసరావు పేరును పరిగణనలోకి తీసుకున్నట్లు ఉన్నత స్థాయి పార్టీ వర్గాల ద్వారా తెలియవచ్చింది. శ్రీనివాసరావుకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని, లోకేష్‌కు కూడా ఆయన సన్నిహితుడని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంగళగిరిలో లోకేష్ పోటీకి దిగుతున్నందున చేనేతలకు అవకాశం పోయిందని చేనేతలు భావించకుండా ప్రత్యమ్నాయంగా చీరాలలో ఆ సామాజికవర్గానికి టిక్కెట్టు ఇవ్వాలన్నది టీడీపీ వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో పాయికారీగా పలువురు అభ్యర్థులను పరిశీలించి శ్రీనివాసరావు వైపు మొగ్గుచూపుతున్నట్లు వినికిడి. ఉన్నత విద్యావంతుడు,అంగ,ఆర్థిక బలాలు కలవాడు కావడంతో పాటు పార్టీకి కూడా విధేయుడు అయినందున శ్రీనివాసరావును చీరాలలో పోటీకి నిలపాలని టీడీపీ అధినాయకత్వం ఆలోచిస్తోంది. 2019లో మంగళగిరిలో లోకేష్ పోటీ చేసినప్పుడు తిరువీధుల శ్రీనివాసరావు ఆయనకు బాసటగా నిలవడంతో పాటు ప్రచారపర్వంలో కూడా కీలక భూమిక పోషించారు. చీరాలకు శ్రీనివాసరావు కొత్త కాకపోవడం,ఆయనకు చీరాల నియోజకవర్గంలో విస్తృతంగా పరిచయాలు,బంధు గణం ఉండడం వల్ల ఆయన పట్ల చేనేతలు సానుకూలత వ్యక్తం చేసే అవకాశం ఉందని,ఇది టీడీపీ విజయావకాశాలను పెంచుతుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో శ్రీనివాసరావు అభ్యర్థిత్వం పట్ల పాజిటివ్ వైబ్స్ వస్తున్నాయి. ఆది నుండిపార్టీలో ఉన్న చీరాల సీనియర్ టీడీపీ నేతలు కూడా శ్రీనివాసరావును స్వాగతిస్తున్నారు.

చీరాల డీఎస్పీగా ప్రసాద్‌రావు బాధ్యతలు 2 లో..

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు బాపట్ల జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.



ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు : అమర్తలూరు, భట్టిప్రోలు, చిన్నగంజాం, ఇంకొల్లు, జె.పంగలూరు, కొరిశపాడు, నగరం, సంతమాగులూరు, చుండూరు

గమనిక : ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 96181 98627

విశాలాంధ్ర కార్యాలయం, సిబిజెడ్ చర్చి వెనుక, శృంగారపురం, బాపట్ల

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

(మొదటిపేజీ తరువాయి)

మన రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు బోర్డులో ఉన్న ఏ ఒక్క పథకాన్ని కూడా అమలుపరచకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల నోట్లో మట్టి కొట్టి సంక్షేమ బోర్డులో డబ్బులు మొత్తం నవరత్నాలకు మళ్ళించు కోవడం దుర్మార్గమని ఆగ్రహించారు. అనేక రాష్ట్రాల్లో విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగిన భవన నిర్మాణ కార్మికులకు మూడు నెలలపాటు నెలకు 5000 రూపాయల చొప్పున 15000వేల డబ్బును ఆసుపత్రి ఖర్చులకు ఇస్తుందన్నారు. కార్మికుల పిల్లలకు ఎల్కేజీ నుండి పీజీ వరకు ఒక్కో క్లాసుకు వెయ్యి రూపాయల నుండి 50 వేల వరకు స్కాలర్షిప్పులు అందిస్తుందన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం పండుగ కానుక కింద భవన నిర్మాణ కార్మికులకు 3000 రూపాయలు ఇస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనసుతోటి సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి బాదూరి హరికృష్ణ మాట్లాడుతూ కరోనాకాలంలో పనులు లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడి అనేకమంది మరణించిన ఏ ఒక్కరికి పైసా డబ్బులు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక దరలు, సిమెంటు ధరలు ,ఇటుక ధరలు విపరీతంగా పెరిగి గృహ యజమానులు పనులు నిలిపివేయడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ నదారు. భవన నిర్మాణ కార్మికులు రిజిస్ట్రేషన్ ఫీజు ద్వారా దాదాపు 250 కోట్లకు పైగా చెల్లించారని దాదాపు ప్రకాశం జిల్లాలో పదివేలకు పైగా పెండింగ్ క్లెయిమ్స్ నిలిచిపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అండతోటి కొంతమంది రాజకీయ నాయ కులు అక్రమంగా ఇసుక తరలిస్తూ ధరను విపరీతంగా పెంచి అక్రమంగా అమ్ముతూ కొరతనుసృష్టిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రమాదంలో మరణించిన భవననిర్మాణ కార్మికులకు పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, వివాహ కానుక కింద రెండు లక్షలు ఇవ్వాలని, మహిళా కార్మికుల ప్రసూతి కింద లక్ష రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా బిడ్డకు ఆరోగ్య కిట్టు అందజేయాలని, సహజ మరణానికి లక్ష రూపాయలు మట్టి ఖర్చులకు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలకు రూ.5వేల పించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వ్యతిరేకతను తీవ్రతను చవిచూడవలసి వస్తుందని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్ట వలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ దర్నా కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా నాయకులు పీవీ ఆర్ చౌదరి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, శ్రీను, సుబ్బారావు, ఎస్ కె బాషా,బాలాజీ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి 5వరకు లోకేష్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

తెలుస్తున్నారు. ఇదిలా ఉండగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి వారి తనయుడు రాఘవరెడ్డి 2వ తేదీన తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశం ఉంది. 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జిల్లాలో నారా లోకేష్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో లోకేష్తో పాటు మాగుంట శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి కలిసి పర్యటిస్తారని తెలుస్తుంది. ఈ సభల్లో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట రాఘవరెడ్డిని ప్రకటించి అందరికీ పరిచయం చేసి గెలుపుకోసం ప్రచారం చేయనున్నట్లు ప్రచారం.

ఒంగోలు పార్లమెంట్ నుంచి రాఘవరెడ్డి పోటీ

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారంలో లావాదేవీల్లో వాటాల పంపకం లేదా ప్రతిపక్షాలను విమర్శించకపోవడం లేదా పార్టీకి అడిగినంత ఫండ్ ఇవ్వకపోవడం ఇలా రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నా అన్నింటిని భరాయించి వైసీపీలో నిన్న మొన్నటి వరకు కొనసాగారు. చివరగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఒంగోలు వస్తున్న సందర్భంగా కనీసం మాగుంటకు ఆహ్వానం కూడా లేదు. అదే పార్టీలో ఉండి అడుగడుగునా అవమానాలు ఎదుర్కొనేదానికన్న పార్టీని వీడేందుకు మాగుంట సిద్ధమయ్యారు. దీంతో తెలుగుదేశం పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ చేసుకొని 28న వైసీపీకి మాగుంట రాజీనామా చేశారు. మార్చి 2న తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

పోలీస్ శాఖకు సుదీర్ఘకాలం సేవలు అభినందనీయం

ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. సుమారు 41 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవి విరమణ పొందిన ఎస్.ఐ వి.సీతారామనాయుడును ఎస్పీ గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబసభ్యుల సమక్షంలో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. కానిస్టేబుల్గా పోలీస్ శాఖలో ప్రవేశించి సుమారు 41 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించి ఎస్సైగా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘకాలం పాటు సేవలందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి తెలపవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు, వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి, పదవీ విరమణ పొందిన ఎస్సై కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాబోయే ఎన్నికలలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయబోతున్నానని కొచ్చెర్ల వినయ రాజు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో అత్యంత ఆధునికమైన సిటీ స్కాన్ 640 స్లైస్ మిషన్,ఎమ్మారై స్కాన్ 11.7 టెస్లా, 5డీ అల్ట్రాసౌండ్ మిషన్, నాణ్యమైన విద్య వసతులు సివిల్స్ కోచింగ్ కొరకు పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా బాపట్లలోనే సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేపిస్తామన్నారు. భూమి చట్టం 1977 ప్రకారం బాపట్లలో ఉన్న 20వేల ఎకరాల అసైన్డ్ భూమిని భూమిలేని నిరుపేదల ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. ఈస్ట్, వెస్ట్ పిన్నిబోయినవారిపాలెంకు రెండు గ్రామాలకు కలుపుతూ నాగరాజు కాలవకు బ్రిడ్జి నిర్మించి ప్రజలకు మేలు చేస్తామన్నారు. రెడ్డి సోదరులకు మండలానికి ఒక్క కమ్యూనిటీ హాల్ చొప్పున మూడు మండలలో నిర్మించి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును నామకరణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుదే రాజారావు,పర్రె కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

3న మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

- మల్లెల వెంకట్రావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మార్చి 3వ తేదీన బాపట్లలో జరిగే హలో మాల చలో బాపట్ల మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సింహగర్జన గోడ ప్రతులను దళిత, ప్రజా సంఘాలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహగర్జన సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాల కుటుంబీకులంతా హాజరై నినాదం వినిపించాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్ల కిరణ్కుమార్, గుదే రాజారావు, పర్రె కోటయ్య, కొచ్చెర వినయ్రాజు, గొర్రెముచ్చు వందనం తదితరులున్నారు.

చీరాల డీఎస్పీగా ప్రసాద్రావు బాధ్యతలు

విశాలాంధ్ర - బాపట్ల : చీరాల డీఎస్పీగా బేతపూడి ప్రసాద్ రావు గురువారం బాధ్యతలు చేపట్టారు. గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా ఎస్పీ చీరాల సబ్ డివిజన్ పరిధిలో జరుగు నేరాలను గురించి, వాటిని కట్టడి చెయ్యడానికి తీసుకోవలసిన చర్యల గురించి చీరాల డీఎస్పీతో చర్చించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ రాబోవు సార్వత్రిక ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

వాలంటీర్లు పార్టీకి విధేయులుగా ఉండాలి

విశాలాంధ్ర -వెలిగండ్ల : వలంటరీలు వైఎస్ఆర్సిపి పార్టీకి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి విధేయులుగా ఉండాలని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. గురు వారం మండలంలోని హుస్సేన్ పురం సచివాలయంలో సర్పంచ్ దంపతులు చిలకల కోటేశ్వరమ్మ నారాయణరెడ్డిలు వలంటరీలకు సేవా మిత్రా, సేవ వజ్రా, సేవారత్నం పురస్కారాలు ప్రధానం చేశారు. ఆమె మాట్లాడుతూ వలంటరీ వ్యవస్థ ద్వారా కొన్ని కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డికి దక్కుతుందని ఎన్నడూ లేనివిధంగా ప్రజల వద్దకు నేరుగా సంక్షేమ పథకాలను అందజేసేందుకుగాను ఈ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, హుస్సేన్ పురం ఎంపీటీసీ జనార్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, దాదా సోమయ్య పొణ్యం మురళి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువులసంతను ప్రారంభించిన నాగార్జున

విశాలాంధ్ర- సంతనూతలపాడు : సంతనూతలపాడు మండల కేంద్రంలోని, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ సముదాయము నందు గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మేరుగు నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా పశువులసంతను ప్రారంభించారు. ముందుగా సెక్రటరీ పి.దానమ్మ పూలబోకే ఇచ్చి స్వాగతం పలికారు, మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు ఇక్కడ పశువులను అమ్మకం, కొనుగోలు చేసుకునేందుకు వీలుగా ఈ సంత ఉపయోగ పడుతుంది అనే ఉద్దేశంతో తిరిగి ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ దుంపా యలమంద రెడ్డి, ఎన్జీ పాడు మండల పార్టీ అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, యాదాల అశోక్ బాబు, నర్రా సురేష్ బాబు, పులిచర్ల పరంధామ రెడ్డి, కొలకలూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో ఏర్పాట్లను పరిశీలించిన రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-సింగరాయకొండ : పల్స్‌పోలియో కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి ఎస్ రాజ్యలక్ష్మి గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి వ్యాక్సిన్ క్యారీలు పరిశీలించి అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. పల్స్‌పోలియో సజావుగా నిర్వహించి ప్రతి చిన్నారికి వేసేలా చూడాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో 4625 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వైద్యాధికారి చైతన్యక్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివరావు, పర్యవేక్షకుడు మసూద్‌అలి, హెల్త్ ఆఫీసర్ అక్బర్‌బాషా, కె రాజమ్మ, ఫార్మసిస్ట్ పద్మ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఉజ్వల, డాక్టర్ లీనారేపల్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ పురోహిత్ పరిషత్ ఆధ్వర్యంలో పూజలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని స్థానిక కొత్తూరు లోని మణికంఠ గ్లాస్ వర్క్ ఆవరణలో విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో గురువారం 75 మంది వటువులతో ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రాచమల్ల విశ్వరూప చారి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఎన్నడూ లేని విధంగా కనిగిరి నియోజకవర్గంలో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రజలు రావటం హర్షించే విషయం అన్నారు. విశ్వబ్రాహ్మణ పురోహిత్ పరిషత్ ఆధ్వర్యంలో ఓటుకులందరికీ ఉచితంగా వస్త్రాలతో పాటు కుట్టు పోగులు అందజేయడం జరిగింది. విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో ఉపనయన హోమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు గా ఆకుమల్ల మోహనాచార్యులు, ఆకుమల్ల విశ్వరూపాచార్యులు, శివకుమారాచార్యులు, శివ కృష్ణమాచార్యులు, గౌరీ శంకరాచార్యులు, సురేష్ చార్యులు వ్యవహరించారు.

ఎంహెచ్ఆర్‌లో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-కనిగిరి : ఎంహెచ్ఆర్ ఐఐటి, మెడికల్ ఫౌండేషన్ స్కూల్లో గురువారం కనిగిరి ఎంఈఓ ఉడుముల నారాయణరెడ్డి, ఎంహెచ్ఆర్ ప్రిన్సిపాల్ హనుమంతరావు సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఐటి, మెడకల్ ఫౌండేషన్ చదివే విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచేందుకు ప్రయోగశాలలు ఉపయోగపడతాయన్నారు. ఎంఈఓ ఉడుముల నారాయణరెడ్డిని పాఠశాల కరస్పాండెంట్ హనుమంతరావు ఘనంగా సన్మానించారు. సైన్స్ ల్యాబ్ లో భౌతిక, రసాయన, బయాలజీ సంబంధించిన స్పెసిమెన్లను ప్రదర్శించారు. మానవ శరీర భాగాలు, గుండె పని చేసే విధానం పరికరాలు, అస్థిపంజరం, సున్నితపుత్రాసు, స్క్రూగేజ్, వేరియర్ కాలిపర్స్, విద్యుత్ ను కొలిచే పరికరాలు పరికరాలతో పాటు వృక్ష శాస్త్ర సంబంధమైన పరికరాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.వరుణ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని గాయంవారిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు మేకల పోలయ్య యాదవ్ మరియు నీలకంఠాపురం గ్రామానికి చెందిన కాటినేని అంకయ్య యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మరియు గాయంవారిపల్లి టీడీపీ నాయకులు, బెల్లంకొండ నాగూర్, నాలి గంగాధర్, దాసరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కాటేపల్లి చిన్న ఆవులయ్య అధ్యక్షతన వైసీపీ పార్టీని వీడి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో సానికొమ్ము బ్రహ్మారెడ్డి,సుంకిశాల కృపయా, సుంకిశాల రీగన్,వంద్రా శ్రీను, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎమ్మెల్యే కోన రఘుపతిపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు తీవ్రంగా హెచ్చరించారు. గురువారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఎమ్మెల్యే కోనా రఘుపతిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఏదైనా ఉంటే సరైన ఆధారాలతో బయటపెట్టాలని కోరారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యేపై అవాకులు,చవాకులు పేలిస్తే తమదైన శైలిలో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సముద్ర తీర ప్రాంతాలను అడ్డంపెట్టుకుని హేచరీస్, రాయల్ మెరైన్ ఎక్స్‌పోర్ట్స్, పేరుతో కంపెనీలు స్థాపించి అమాయకమైన ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తుంది మీరు కాదా అని ప్రశ్నించారు. వేలకోట్ల రూపాయలు క్రిస్టియన్ భూమి ఆక్రమించుకుని వాటర్ ట్యాంకర్లతో నీటిని అమ్ముకుంటూ లక్షల గడిస్తున్నారన్నారు. నీతి నిజాయితీ లేని రాజకీయం నీది మీ వ్యాపార సామ్రాజ్యం అంత మాఫియా నీవు చేసే పనులకు ఆధారాలు మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ఎవరు గంజాయి అమ్ముతున్నారో ఆధారాలు ఉంటే వారి పేర్లు చెప్పి జిల్లా ఎస్పీకి ఆధారాలతో ఫిర్యాదు చేయండి అని తెలిపారు. ఏజీ బీటెక్ కాలేజీ దగ్గర నుండి బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వరకు ఎవరి దగ్గరైన డబ్బులు తీసుకున్నట్టు ఆధారాలు ఉంటే నిరూపించాలన్నారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఇనగలూరి మాల్యాద్రి మాట్లాడుతూ గంజాయి సప్లై చేస్తున్నది తెలుగుదేశం నాయకులు ముఠా రాజకీయాలు చేసేది మీరు కాదా అని ప్రశ్నించారు. మీరు పెట్టిన కొన్ని హేయచరిలకు పొల్యూషన్ వల్ల కొన్ని గ్రామాలు దెబ్బతిని పోతున్నాయన్నారు. మీరు స్థాపించిన రాయల్ మెయిన్ కంపెనీలో జీరో డిగ్రీలలో పనిచేస్తున్న కార్మికులు ఎంతమంది చనిపోయారో మీకు తెలి యదా వారికి తగిన నష్టపరిహారం ఇవ్వకుండానే వాటన్నింటినీ మాఫీ చేసిన విషయాలు ఎవరికీ తెలియదు అనుకుంటున్నారన్నారు. మాజీ కౌన్సిలర్ సయ్యద్ పిర్ వైఎస్ఆర్సిపి నాయకులు జోగి రాజా,చింతల రాజ శేఖర్,సీకే నాయుడు,అదే కేథరిన్ రాజు, కోపరేటివ్ బ్యాంక్ మెంబర్ రంగారావు పాల్గొన్నారు.

ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో

ముగిసిన జాతీయ సైన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో ఆవిష్కరణ మరియు సృజనాత్మకత యొక్క శక్తివంతమైన ప్రదర్శన ఆవిష్కృతమైంది. సంస్థ యొక్క ఇన్నోవేషన్ సెల్ ఫిబ్రవరి 28 మరియు 29, 2024 తేదీలలో ఒక గ్రాండ్ ఎగ్జిబిషన్ మరియు పోటీని నిర్వహించి, దాని విద్యార్థుల చాతుర్యాన్ని ప్రదర్శిస్తుంది. 60కి పైగా ప్రాజెక్ట్‌లను విద్యార్థులు సగర్వంగా ప్రదర్శించారు. పాల్గొన్న విద్యార్థులకు ఛైర్మన్ శ్రీ వెన్నా హనుమ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ అభినందనలు తెలిపారు. సంస్థలో ఆవిష్కరణలను పెంపొందించడంలో వారి అసాధారణ ప్రయత్నాలు,అంకితభావానికి వారు విద్యార్థులను అభినందించారు. అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, ఆవిష్కరణలో శ్రేష్ఠతను సూచించే ఉత్తమ ప్రాజెక్ట్‌కు షీల్డ్‌ను అందించారు. సభను ఉద్దేశించి శ్రీ వెన్నా హనుమ రెడ్డి మరియు డాక్టర్ ఉషా ఈశ్వరన్, విద్యార్థులు తమ విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని మరియు ఆవిష్కరణల కొత్త మార్గాలను అన్వేషించడాన్ని కొనసాగించాలని ప్రోత్సహించారు. భవిష్యత్తును రూపొందించడంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని వారు నొక్కిచెప్పారు మరియు ఈ పరివర్తన ప్రయాణంలో విద్యార్థులు ముందుండాలని కోరారు. హాజరైన వారందరికీ చిరస్థాయిగా నిలిచిపోయేలా కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. ఇది అకాడమియా పరిమితులలోనే కాకుండా సామాజిక పురోగతి యొక్క విస్తృత సందర్భంలో కూడా ఆవిష్కరణ మరియు శాస్త్రీయ విచారణ యొక్క సంస్కృతిని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసింది.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు గ్రామంలో పట్టపగలే వెలుగుతున్న బజారు స్తంభాలు కున్న లైట్లు చూసి గ్రామస్తులు నివ్వెరపోతున్నారు. గ్రామములో ప్రతిరోజు రాత్రి సమయాలలో వీధిలైట్లు వెలిగించడానికి గ్రామపంచాయతీ సిబ్బంది కనెక్షన్ ఇచ్చి వెలిగిస్తుంటారు. మరుసటి రోజు ఉదయం వీధి దీపాల కనెక్షన్ తొలగిస్తూ ఉంటారు. ఈ క్రమంలో బుధవారం నైట్‌లైట్లు వెలిగించి గురువారం ఉదయాన్నే తొలగించవలసి ఉంటుంది. ఈ క్రమంలో పంచాయతీ సిబ్బంది కనెక్షన్ తొలగించడం మరిచిపోయారు. వీధులలో విద్యుత్ లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. అధికారులు మాత్రం పట్టించుకోవడంతో రోజంతా వెలుగుతూనే ఉన్నాయి. అధికారులు గానీ గ్రామపంచాయతీ సిబ్బంది గాని పట్టించుకోకపోవటం పై అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు.

బూత్ సమన్వయకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : తెదేపా బూత్ సమన్వయకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం అమరావతి గ్రౌండ్లో కనిగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూతు సమన్వయకర్తలు ప్రతి ఓటరును కలసి సూపర్ ఆరు పథకాల గురించి ప్రచారం చేయాలని కోరారు. యూనిట్, క్లస్టర్ ఇన్చార్జ్, గ్రామ, వార్డు, మండల పార్టీ అధ్యక్షు దుతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలి నారా లోకేష్ పర్యటన సందర్భంగా సూపర్ సిక్స్ కార్యక్రమం 50 శాతం అయ్యేవిధంగా చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఈ 50 రోజులు కష్టపడితే పనిచేస్తే మంచి రోజులు వస్తాయన్నారు. ఇప్పటి వరకు కష్టపడిన మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్ రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్‌కు బ్లాండిన దరఖాస్తు

విశాలాంధ్ర - చీరాల : చీరాల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దేవరపల్లి బ్లాండిన దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను చీరాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దేవరపల్లి రంగారావు సమక్షంలో సమర్పించారు. కాంగ్రెస్ పార్టీతో తమ కుటుంబానికి సుదీర్ఘ అనుబంధం ఉందని అదేవిధంగా గతంలో తన భర్త దేవరపల్లి రంగారావు 2019లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు పార్టీ తరఫున ప్రచారకర్తగా తిరిగి చీరాల ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంచుకున్నారు. అధిష్టానం మనస్ఫూర్తిగా స్వీకరించి టికెట్ కేటాయించాలని కోరారు.

తాళ్లూరులో వలంటీర్లకు వందనం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని సచివాలయం-1 వద్ద గురువారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో కే యుగ కీర్తి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, ఇతర అధికారులు ,ప్రజాప్రతినిధులు విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన వాలంటీర్లకు సేవ మిత్ర, సేవా రత్న,సేవా వజ్ర తదితర అవార్డులను, పారితోషకాలను అందిస్తూ, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, మాజీ ఎంపీపీలు పి మధుసూదన్ రెడ్డి, కే రామిరెడ్డి, జి మోషే, రాష్ట్ర వైసిపి సంయుక్త కార్యదర్శి ఐ వి సుబ్బారెడ్డి, మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షులు మారం ఇంద్ర సేనారెడ్డి, ఎంపిటీసీలు, సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని సీతారాముని తోటలో గురువారం ఆవుల మనోజ్ వివాహ మహోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ సీనియర్ నాయకులు వివేక,ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరు రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, గట్ల విజయభాస్కర్ రెడ్డి, యాట రాఘవేంద్ర, జొన్నలగడ్డ గోవిందయ్య ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

మహా కుంభాభిషేక పూజలు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం చీమకుర్తి పట్టణం గాంధీనగర్ లో కోదండరామస్వామి కమిటీవారి ఆధ్వర్యంలో సి.హెచ్.ప్రసన్న శర్మ పంతులు వారిచే నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ కోదండరామస్వామి వారి ఆశీస్సులు తీసుకున్న అద్దంకి నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకా రెడ్డి. మారం వెంకారెడ్డి మాట్లాడుతూ గాంధీ నగర్లో కోదండరామస్వామి జీర్ణోద్ధరణ త్రయాహ్నక మహా కుంభాభిషేక పూజా కార్య క్రమంను ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. కార్యనిర్వాహకులు నారాయణ చిరంజీవి, నందం కోటేశ్వరరావు, మున్నంగి పుష్ప,సిద్ధి వెంకటేశ్వర్లు, కాసుల యానాదిశెట్టి గుండా పిచ్చయ్య, దొంతు రాంబాబు శీలం కోటేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కోట రాములు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కే మళ్లీ అధికారం

బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-ముండ్లమూరు : రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి చేసు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దర్శి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. మండలంలోని సింగనపాలెం గ్రామంలో మన ఊరు మన శివన్న ప్రచార కార్య క్రమం ఆ గ్రామ సర్పంచ్ కందిమల్ల గీతాంజలి అధ్యక్షతన జరిగినది. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్‌రెడ్డి కులమతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. నవరత్నాలు పేదల పాలిట వరాలుగా మారాయి అన్నారు. జగనన్న పాలనను మెచ్చిన ప్రజలు వైయస్ఆర్ సీపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. త్వరలో జరగ బోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా దర్శి ఎమ్మెల్యేగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు పాదయాత్ర లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజలకు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. జగనన్న పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని అలాంటి ప్రభుత్వాన్ని మరల ఎన్నుకోవాలని ప్రజలు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కే వెంకటరత్నం, కాపా నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు, మండల వైసిపి కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైస్ ఎంపీపీ లు వేముల పద్మావతి జానకి రామయ్య, బంకా రమణమ్మ నాగిరెడ్డి, సర్పంచ్ లా సంగం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, డీలర్ వీరమాసు శ్రీనివాసరావు, తాతపూడి దేవయ్య, జనామాల నాగేంద్రం పిచ్చయ్య, గోపన బోయిన వెంక టేశ్వర్లు, శ్రీనివాసరావు, నల్లబోతుల వీరాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం జనరిక్ మందుల షాపు

జనరిక్ మెడికల్ షాప్ ప్రారంభించిన దద్దాల

విశాలాంధ్ర-పామూరు : వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం మండల ప్రజలకు శుభ పరిణామమని కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని కార్ల స్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపును వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం అధ్యక్షురాలు వారి వెంకట సుజాత, ఎంపీపీ గంగ సాని లక్ష్మీలతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ జనరిక్ మందులు షాపులో నాణ్యమైన మందులను అతి తక్కువ ధరకే లభిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వివేకా ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరు రామిరెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖజా నాయబ్ రసూల్, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, గాజులపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య పాల్గొన్నారు.

చంద్రశేఖర్ సొంత నిధులతో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామ సర్పంచ్ వెన్న సంజీవరాణి, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి వెన్న శివకృష్ణారెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు తమ గ్రామంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడి నివారణకు గతంలో సర్పంచి సొంత నిధులతో బోరు వేసి ఉన్నా దానికి ప్యానెల్ బోర్డు, మోటార్, పైపులు కేబుల్ తీగ ఏర్పాటు చేయవలసిందిగా ఎర్రగొండపాలెం వైసీపీ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ని కోరగా వెంటనే స్పందించి బోరుకు సంబంధించిన ప్యానెల్ బోర్డు, మేటర్, పైపులు కేబుల్ వైరు ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ వెన్న సంజీవరాణి, మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి వెన్న శివకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు, గ్రామస్తులు ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బోరును ప్రారంభించిన ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, సర్పంచి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా చంద్రశేఖర్ అన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెన్న సంజీవ కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య పాల్గొన్నారు.

గుజరాత్ సీఎంని కలిసిన రహంతుల్లా

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత,డాక్టరేట్ అవార్డుల గ్రహీత,అందరితో కలివిడిగా ఉండే వ్యక్తిత్వం గల మనిషి అయిన షేక్ రహంతుల్లా గురువారం అహ్మదాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో పలు ఉన్నతమైన అవార్డులు అందుకున్న షేక్ రహంతుల్లాను గుజరాత్ సీఎం అభినందించారు. ముందు ముందు మరెన్నో అవార్డులు తెచ్చుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం పంచాయతీ యర్రగుంట్ల గ్రామంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశ మేరకు కొమరోలు మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఎల్లప్పుడూ స్థానికంగా అందుబాటులో ఉంటానని గతంలో ఎంతో అభివృద్ధి చేశానని, మీకు ఏ సమస్య వచ్చిన ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, మళ్ళీ అవకాశం ఇస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసే తనను సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదించాలని టిడిపి నాయకులు కోరారు.

వాలంటీర్‌ని పరామర్శించిన కేపీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని హసనాపురం గ్రామ వాలంటీర్ అయిన సుధారాణి ప్రమాదవశాత్తు ఎడమకల్లు వెళ్లే దారిలో బైక్ మీద వెళ్తు జారిపడి గిద్దలూరు టౌన్‌లోని డీజీఆర్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెల్సుకున్న గిద్దలూరు వైసీపీ ఇంచార్జి మరియు మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి గాయపడ్డ వాలంటీర్‌ని పరామర్శించారు. బాదం గోపాల్,అలెగ్జాండర్, బోయిల్లా జనార్దన్, బత్తుల ప్రవీణ్ వారి వెంట ఉన్నారు.

ఎమ్మెల్యే బుర్రాకు శుభాకాంక్షలు తెలిపిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ కు కందుకూరు వైసీపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 8వ జాబితాలో ప్రకటించడమైనది. కందుకూరు ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ కు వైసిపి పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంతంగా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - చీరాల : వందేళ్ల చరిత్ర కలిగిన చీరాల మునిసిపల్ హైస్కూలుకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న భవన సముదాయాలకు స్థల దాతల పేర్లు పెట్టాలని 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు అన్నారు. గురువారం చీరాల మునిసిపల్ కౌన్సిలర్ల సమావేశం కొద్దిపాటి వాదనలతో ప్రశాంతంగా ముగిసింది. వివరాల లోకి వెళితే మొత్తం 39 అంశాలతో మొదలైన కౌన్సిల్ సమావేశం కొద్దిసేపు ప్రశాంతంగా జరిగినప్పటికీ చీరాల మునిసిపల్ హైస్కూలులోని నూతన భవనాలు, చిల్డ్రన్ పార్కుకి సంబంధించిన వాటికి పేర్లు పెట్టె అంశంపై వాగ్వాదాలు జరిగాయి. చీరాల మునిసిపల్ హైస్కూలుకి స్థలదాతలు వేరు,స్కూల్ భవన్ నిర్మాణ కర్తలు వేరని గత వందేళ్లుగా ఎన్.ఆర్.పి.ఎమ్ హైస్కూలు పేరుతోనే పలకరిస్తున్నారు కానీ స్థలదాతలకు గుర్తింపు లేదని కనీసం ఇప్పుడైనా భోజన శాల,పార్కులకు స్థలదాతల పేర్లు పెట్టి గుర్తింపు కలుగజేయాలని 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు ప్రభాకర్ అభ్యర్థన లేవనెత్తగా గత120 ఏళ్లుగా ఆ పేర్లతోనే పిలుస్తున్నారని ఇప్పుడు మార్చడం సరికాదని సాటి కౌన్సిలర్ 16వ వార్డు అన్నారు. ఇరువురు వాదనలు విన్న చైర్మన్ స్థల దాతల వారసులు మొత్తం కూర్చొని ఒక తీర్మానానికి వచ్చి మునిసిపల్ కౌన్సిల్‌కి ఒక అర్జీ దాఖలు పరచాలని దాన్ని బట్టి ఈ కౌన్సిల్ నిర్ణయం తీసు కుంటు oదని వివాదాన్ని సద్దుమణిగించారు.దీనికి మనస్తాపం చెందిన కౌన్సిలర్ గుంటూరు ప్రభాకర్ కౌన్సిల్‌ని వాకౌట్ చేశారు. ఈ అంశం మినహా మిగిలిన అంశాలన్నీ ఏకగ్రీవంగా తీర్మానించారు.

జాబ్ మేళాలో 36మంది ఎంపిక

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని యస్.కె.బి.మ్ ఐటిఐ కాలేజి ఈపురుపాలెంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,ఉపాధి శాఖల ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి ప్రముఖ కంపెనీలైన,ఐ.సి ఐ.సి ఐ, హీరో మోటో కార్ప్,స్కిల్ సోనిక్ కంపెనీలు పాల్గొన్నాయి.107 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, కంపెని ప్రతినిధులు 36 మంది అభ్యర్థులను ఎంపిక చేశారని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీ రావు తెలిపారు.శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంధి మాట్లాడుతూ నేషనల్ కేరీర్ సర్వీస్ వెబ్ పోర్టల్ లో నమోదు చేసుకోవటం ద్వారా ఉపాధి అవకాశాలను పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాదెండ్ల కోటేశ్వర రావు, ప్రిన్సిపాల్ ఎస్.కే సత్తార్,ప్లేస్ మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చీమకుర్తి ఎస్సైగా కృష్ణయ్య

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ఎస్ఐగా గురువారం బాధ్యతలు స్వీకరించిన యు.వి. కృష్ణయ్య, మీరు గతంలో ముండ్లమూరు మండలం పిఎస్‌లో ఎస్ఐగా పనిచేశారు. ప్రస్తుతం వీరు చీమకుర్తి మండలం ఎస్సైగా బదిలీ అవ్వడం జరిగింది.

విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించిన 'కోనా'

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పాత,కొత్త నందాయపాలెం గ్రామాలకులో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను ఎమ్మెల్యే కోనా రఘుపతి గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ముందు చూపుతో రాష్ట్ర వ్యాప్తంగా రాబోవు తరాలకు కూడా ఉపయోగపడే విధంగా శాశ్వత భవనాలు కట్టించి విలేజ్ హెల్త్ క్లినిక్‌తో పాటు పలు రకాల ప్రభుత్వ కార్యాలయాలను గ్రామ స్థాయిలో ప్రజలకు అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. రెండు గ్రామాలకు చెందిన అర్హులైన పేదలకు జగనన్న ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను సర్పంచ్ కావూరి చిట్టెమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు ఆట్ల అయ్యప్ప రెడ్డి,చీరాల సత్యనారాయణరెడ్డి లతో కలిసి పంపిణీ చేశారు. ఎంపిటీసీ తాండ్ర సాంబ శివరావు మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించడానికి స్థలం ఇచ్చిన స్థల దాత తూనుగుంట్ల జగన్‌కు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలిపారు.విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో అంతర్భాగమైన స్టాఫ్ రూమ్‌ను సీనియర్ వైసీపీ నాయకులు ఆట్ల అయ్యప్ప రెడ్డి,కావూరి శ్రీనివాస రెడ్డిలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఎంపీటీసీ తాండ్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ,మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారామ రెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ యల్లపుల ఏడు కొండలు,వైసీపీ జిల్లా కార్యదర్శి పరమానంద కుమార్,పేరాల సురేష్, ఎంపీటీసీ ఆసిఫ్ ఆలీ, కోఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్ పాల్గొన్నారు.

నాంచారమ్మ గుడి పునర్నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని దమ్మన్నవారిపాలెం గ్రామంలోని గ్రామ దేవత శ్రీ నాంచారమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ భూమి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాంచారమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతుగా 5 లక్షల రూపాయలు విరాళాన్ని అందించారు.

తాడేపల్లిగూడెం సభను చూసి..తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : తెలుగుదేశం-జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిగూడెంలో జరిగిన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని, రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టిడిపి జనసేన చేతులు కలిపడం వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం జె,పంగులూరు మండలం ముప్పవరం తెదేపా కార్యాలయంలో మండల జనసేన పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని గ్రామాల్లోని తెదేపా జనసేన నేతలందరూ సమన్వయంగా ముందుకు వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళాలన్నారు.

పూనూరులో రథశాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల్ స్వామి దేవస్థానంలో స్వామివారి రథమునకు రథశాల నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అర్చకులు ద్వివి భావనాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నిర్మాణంను దేవాదాయ ధర్మాదాయ శాఖ, గ్రామస్తులు రాటకొండ హనుమంతరావు సంయుక్తంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ శ్రీనివాసచార్యులు, నారాయణ సందీప్ దీక్షిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజల్లో ఎంపీ సురేష్, గాదె మధు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పావులూరు గ్రామంలో వేంచేసి ఉన్న పొలిమేరు ఆంజనేయస్వామి ఆలయంలో బాపట్ల ఎంపీ నందిగం సురేష్, మాజీ మంత్రి గాదె వెంకట్ రెడ్డి తనయులు బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గాదె మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 10వ తేదీన బాపట్ల జిల్లాలో జరగబోవుచున్న సిద్ధం సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఇన్‌ఛార్జి ఎంపీపీగా బండి

విశాలాంధ్ర-మార్టూరు : అనేక రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎట్టకేలకు ఇన్చార్జి ఎంపీపీగా (వైసిపి)బండి లక్ష్మీదేవి గురువారం ఉదయం ఎండిఓ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిని వైసిపి నాయకులు, అధికారులు అభినందించారు. ఇన్చార్జి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన బండి లక్ష్మీదేవిని కలసి అభినందించిన వారిలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ ఏఎంసి చైర్మన్ డాక్టర్ ఎం. షంషీర్ అలీ బేగ్, మార్టూరు డివిజన్ అభివృద్ధి అధికారి బివివన్ సాయికుమార్, ఎండిఓ తోట చందన, ఏఎంసీ మాజీ చైర్మన్ గోలమారి శ్రీనివాస రెడ్డి తో పాటు పలువురు వైసిపి ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు. ఇన్చార్జి ఎంపీపీ బండి లక్ష్మీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

రామాలయ పునఃప్రతిష్ఠ

విశాలాంధ్ర - వేమూరు : మండలంలోని బలిజేపల్లి గ్రామంలో పునర్నిర్మాణం చేసిన రామాలయంలో విగ్రహం పునః ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఉదయం 11:25 నిమిషాలకు ఘనంగా నిర్వహించారు.శాలివాహన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆలయం పునప్రతిష్ఠ కార్యక్రమానికి మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు హాజరై స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. వేద పండితులు మంత్రోత్సాహాల మధ్య ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబుతో పాటు టీడీపీ నాయకులు జొన్నలగడ్డ విజయ్ బాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం సత్య నారాయణ, దోప్పలపూడి సుధాకర్, జనసేన నాయకులు ఊస రాజేష్,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పరిశా శివరామకృష్ణ, వేజెండ్ల గంగాధర్ పాల్గొన్నారు. ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాలివాహన సంఘం,ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు వల్లూరు బుజ్జిబాబు, వేజెండ్ల మల్లికార్జున,అప్పారావు, ఎర్రవరపు రాములు పరివేక్షించారు.

అరాచక పాలనపై టీడీపీ,జనసేన యుద్ధం

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి

విశాలాంధ్ర - రేపల్లె : వైసీపీ అరాచక పాలనను తరిమి కొట్టేందుకు టీడీపీ, జనసేన పార్టీలు యుద్ధం ప్రకటించాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 15,16 వార్డుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారము నిర్వహించారు.ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ కరపత్రాలను అందజేశారు. ఈ సంధర్బంగా జీయస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో వైసీపీ దొంగలపై టీడీపీ,జనసేన సైనికులు పోరు సాగించాలని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీపి రామారావు,తాత ఏడుకొండలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ వెనిగళ్ళ సుబ్రమణ్యం నాయకులు జానకిరామయ్య, కేసన నరసింహారావు, దేవగిరి రవి, గొట్టిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి

మునిసిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు.గురువారం కాశిరెడ్డి గిరిజన కాలనీలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా 'పోలియో రహిత సమాజం మన ధ్యేయం'' నిండు జీవితానికి రెండు చుక్కలు'' పోలియో చుక్క వేయించు అక్క' అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మనదేశంలో పల్స్ పోలియో కేసులు నమోదు కానప్పటికీ సరిహద్దు దేశాలలో కేసులు నమోదవుతున్న దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. పోలియో కార్యక్రమం పై అవగాహన కలిగిస్తున్న ప్రభుత్వ అధికారులను, స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి నర్సా రెడ్డి,పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఎ.ఎన్.ఎం లక్ష్మి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజాసేవకుడు పాపిరెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : నిస్వార్థ ప్రజాసేవకుడు సూర పాపిరెడ్డి అని సీపీఎం కనిగిరి డివిజన్ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు అన్నారు గురువారం పిసిపల్లిలో సూర పాపిరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ నాయకులు కనిగిరి మాజీ శాసనసభ్యులు సూర పాపిరెడ్డి నిస్వార్థ ప్రజానాయకుడని కష్టజీవులు కోసం కడదాకా పోరాటం చేశారని అన్నారు. ఉన్నత సదువులు చదువుతూనే ప్రజాసేవ కోసం కమ్యూనిస్టు పార్టీలోనికి చేరి పేదలకు సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. సాగర్ జలాల కోసం పేదలకు బంజరు భూముల కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమన్నారు. రైతు సంఘం జిల్లా నాయకుడిగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహించి రైతులకు అండగా నిలబడ్డారన్నారు ఈ విధంగా సూర పాపిరెడ్డి కష్టజీవుల కోసం పేదలకోసం నిరంతర సేవ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి మహేష్ ఎర్రగుంట్ల బాలయ్య కనపర్తి లక్ష్మమ్మ ఎర్రగుంట్ల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 10 కుటుంబాలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగులూరు గ్రామానికి చెందిన పది కుటుంబాలు కనిగిరి నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో గురువారం అమరావతి గ్రౌండ్స్ నందు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ పార్టీని వీడి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, కొండు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, బాలకోటిరెడ్డి, ఆవుల మాలకొండరెడ్డి, వెన్న రమణారెడ్డి, చందా బాలకాశిరెడ్డి, బొబ్బ భూపాల్, ప్రముఖ న్యాయవాది యర్రజాల బాల నారాయణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర-కనిగిరి : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే శ్రీకారం చుట్టాలని లేదంటే తీవ్ర ఉద్యమం తప్పదని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట 6 మండలాల ఏపీటీఎఫ్ కార్యకర్తల ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిలర్ పి .రాజ్ కుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ధర్నాలో పాల్గొని ఉపాధ్యాయ సమస్యలకు సంఘీభావం తెలిపారు. టీడీపీ అధికారంలో రాగానే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతా నన్నారు. ఉప తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాసులు, బి వి ఎస్ ప్రసాద్, మచ్చప్రసాద్, హజరత్ రెడ్డి, దండే శ్రీనివాసులు, యన్ రమేష్ బాబు, జె ఎస్ ఆనంద్ బాబు, కే రామ్మోహన్, కెవి సుబ్బయ్య, జీ రామకృష్ణ, హరిబాబు, వహీద్, చిన్న నారాయణ, ఖాజా మస్తాన్ పాల్గొన్నారు.

పోలియో చుక్కలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఉన్న సబ్ సెంటర్ నుండి డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ యాగ్నిక్, సిహెచ్ఓ మంత్రు నాయక్ మరియు మలేరియా సూపర్వైజర్ కందులు ఇజ్రాయిల్, పీహెచ్సీ చింతల సూపర్వైజర్ కే సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలియో నిర్మూలిద్దాం, నిండు జీవితానికి రెండే చుక్కలు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దాం. పోలియోని పారద్రోలుదాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం దోర్నాల బస్టాండ్ ప్రాంతం నందు మానవహారంగా ఏర్పాటై ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 31 621 జనాభా, 74 38 గృహ సముదాయాలు కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3631 జీరో టు ఫైవ్ పిల్లలను గుర్తించడం జరిగిందని, అదేవిధంగా 23 బూతులు ఏర్పాటు చేసి,ఒక ట్రాన్సిస్టర్ పాయింట్ మరియు మొబైల్ వ్యాను ద్వారా పోలియో చుక్కలు వేయటానికి సిబ్బందిని నియమించటం జరిగిందని, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు,అంగన్వాడీ వర్కర్లు, మరియు ఆయాలు,అలాగే ఆశ వర్కర్లు, బూతులలో వారి వారి విధులు నిర్వహిస్తారని,అలాగే రూట్ ఆఫీసర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని తెలియజేస్తూ పోలియో నిర్మూలనకు సిబ్బంది, ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం హైస్కూల్లో సి హెచ్ ఓ మంత్ర నాయక్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పీహెచ్సీ వైద్యాధికారులు మూడవతేదీన జరగనున్న పోలియో కార్యక్రమాన్ని నిర్వహించుటకు బూతుల వారీగా వారి వారి విధులు నిర్వర్తించుటకు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ, మొదటి రోజే సాధ్యమైనంతవరకు వంద శాతం పోలియో చుక్కలను వేసే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వివిఎం వాడకం మరియు ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయటంలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

ఓటు వేద్దాం కళా యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం రాష్ట్రస్థాయి ఓటరు చైతన్య కళాయాత్ర మార్చి 3వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని జయప్రదం చేయాలని ప్రజాసంఘాల తరపున బాపట్ల ఆహ్వాన సంఘం పిలుపునిచ్చింది.సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు పిసి సాయిబాబు,కోట వెంకటేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కరపత్రాలను విష్కరణ ఆవిష్కరించారు.ఈ సమా వేశానికి జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవి బ్రహ్మం అధ్యక్షత వహించారు.పిసి సాయిబాబు మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాణమని ప్రజలందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా బాపట్ల ఆహ్వాన కమిటీ కార్యదర్శి,జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 2024లో జరగనున్న ఎన్నికలు అత్యంత కీలకమైనవని భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయటం, ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు.ఈ రాష్ట్ర కళాజాతాలో ఓటరు చైతన్యం,ఓటు హక్కు వినియోగించుకోవాలని,ప్రజాస్వామ్యం ఎన్నికలు కాపాడాలని తదితర అంశాలపై 16 మంది రాష్ట్రస్థాయి కళాకారులు పాటలు వివిధ ప్రదర్శనలు ప్రదర్శిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.శ్రీహరి,పట్టణ కార్యదర్శి జెవి కృష్ణారావు, ప్రొఫెసర్ కారుమంచి విజయకుమార్,టి.శంకర్ ప్రసాద్, కేవిన్ దీక్షితులు,డివి సుబ్బారావు,రావూరి నరసింహ వర్మ,ఎస్.ఎన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడులో సహకార కేంద్ర బ్యాంకుశాఖ ప్రారంభం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లు పాడులో, ది ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం బ్యాంకు, నూతన శాఖను ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలుగురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణాధికారి ఇ కోటిరెడ్డి, జిల్లా బ్యాంక్ డైరెక్టర్ ఎం బాల గురవయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ప్రసాద్ రెడ్డి, కోటిరెడ్డి, డైరెక్టర్ ఎం బాల గురవయ్య లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతు సోదరులకు సహకార బ్యాంకులు చేదోడు వాదోడుగా ఎంత గానో ఉపయోగపడుతున్నాయన్నారు. 20 సంవత్సరాల నుండి జిల్లాలో కొత్తగా నూతన శాఖలు ఏర్పాటు చేయలేదని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వ హయాంలో నూతనంగా 6 శాఖలకు అనుమతి లభించింది అన్నారు. అందులో మొదటి నూతన శాఖగా తర్లు పాడులో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ మేనేజర్ వాడేల కృష్ణ ప్రసాద్ తర్లపాడు మండల పిఎసిఎస్ చైర్ పర్సన్ వై రామిరెడ్డి,. జడ్పిటిసి సభ్యురాలు వెన్న ఇందిరా, డైరెక్టర్లు వెన్న సత్యనారాయణ రెడ్డి, పోటు గురువయ్య, మార్కాపురం బ్రాంచ్ పిఎసిఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె గ్రామంలోని బూతు నెంబర్ 289లో సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం అధ్యక్షులు మన్నం రమణయ్య గురువారం సాయంత్రం ఇంటింటా వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లెల శ్రీనివాసులు, కొమ్మలపాటి మదన్, పిచ్చల నారాయణరెడ్డి, గోళ్ళ కొండలు సుంచు మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

– ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్‌కు రైతు సంఘం వినతి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన పసుపు రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం సాయంత్రం తాడేపల్లి బైపాస్ రోడ్డులోని ఏపీస్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య, శుభం కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డిలు వినతిపత్రం అందజేశారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ధర ప్రకారం లెక్కించి ప్రభుత్వ నిధుల నుంచి లేక సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి తక్షణమే ఇప్పించాలని అన్నారు. జనవరి 19 నాటి మార్కెట్ ధర ప్రకారం పూర్తిస్థాయి ఇన్సూరెన్సు ఇప్పించాలన్నారు.

పంట నిల్వలు దెబ్బతినకుండా నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండునట్లు కోల్డ్ స్టోరేజిలలో పంట నిల్వ చేసుకున్న రైతులకు, పలు ఉత్పత్తులను నిల్వచేసుకున్న వారికి చట్టబద్ధమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. శుభం కోల్డ్‌స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల బృందం సత్వరమే నివేదిక ఇచ్చి త్వరితగతిన ఇన్సూరెన్స్ వచ్చునట్లు ఉన్నతాధికారులను ఆదేశించాలని కోరారు. కోల్డ్ స్టోరేజిలలో నిల్వ చేసుకునే ఆయా పంటల రైతులకు ఎప్పటికప్పుడు పూర్తిస్థాయి భీమా కల్పించునట్లు భీమా సంస్థలను, కోల్డ్ స్టోరేజి యాజమాన్యాలను, బ్యాంకులను, మార్కెటింగ్ శాఖను, రెవిన్యూ అధికారులను రైతు ప్రతినిధులను కలిపి చట్టబద్ద కమిటీలను ఏర్పాటు చేయించి నిల్వల క్వాలిటీ, రక్షణ ఉండునట్టు చేయాలని అన్నారు. రైతులు ఆళ్ల వెంకటప్ప రెడ్డి, లంకిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలలో సైన్స్ ఉపాధ్యాయుల పాత్ర కీలకం

విశాలాంధ్ర-గుంటూరు : జాతీయ సైన్స్ దినోత్సవం 2023-24 సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో తాడేపల్లి మండలం నులకపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని బి.యామిని ప్రథమ స్థానం పొందిన సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు షాహిద్ అలీ, 8వ తరగతి విద్యార్థిని బి.యామినిను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండీ ఖాసిం అబి . నందించారు. సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై వారిలోని జిజ్ఞాసను, ఆసక్తిని, సామర్థ్యాలను వెలికితీ యాలని తద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందు తుందని అన్నారు. విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలను రూపొందించడంలో సైన్స్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే విజయాలు సాధ్యమన్నారు. అనంతరం భౌతిక శాస్త్ర ఉపాధ్యా యుడు షాహిద్ అలిని దుశ్శాలువాతో సన్మానించారు.

గ్రూప్-1 ప్రాథమిక పరీక్షకు మూడు నెలలు సమయం ఇవ్వాలి

– సజ్జలకు ఏఐవైఎఫ్ నాయకుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టేం దుకు ఏపీపీఎస్సీ సాంకేతిక విద్య అభ్యసించిన వారికి అనుకూలంగా ఉందని గతంలో అభ్య ర్థులు రాజకీయ పార్టీలు ఆరోపించాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగా సురేష్ అన్నారు. గురువారం సాయంత్రం తాడేపల్లి బైపాస్ రోడ్డులోని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వి.గంగా సురేష్ మాట్లాడుతూ యూపీఎస్సీ స్థాయిలో కఠినంగా ఉందని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సాధించలేకపోతున్నారని అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షా విధానంలో మార్పులు తీసుకురావాలని కోరారు. గ్రూప్-1 పరీక్షా విధానం, సిలబస్‌లో మార్పులు తెస్తున్నట్లు ఏపీపీఎస్సీ ప్రకటించిందని, అందుకు అనుగుణంగా అభ్యర్థుల నుంచి మేధావి వర్గాల నుంచి అభిప్రాయాలు స్వీకరించి దని, దానికి అనుగుణంగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షా విధానం మారుస్తున్నామని ప్రకటిం చారని అన్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్‌లో రెండు పేపర్ల స్థానంలో ఒక పేపర్, మెయిన్‌లో రెండు, లాంగ్వేజెస్ పేపర్ల స్థానంలో ఒక పేపర్, ఐదు రాతపరీక్ష పేపర్ల స్థానంలో 4 పేపర్లు అందులో రెండు పేపర్లు రాత(డిస్క్రిప్షన్) పరీక్ష, రెండు పేపర్లు బహుళ సమాధాన ప్రశ్నలు(ఆబ్జెక్టివ్) లాగా ఉంటుందని ఏపీపీఎస్సీ చైర్మన్ సభ్యులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రకటించారని అన్నారు. అందుకు గ్రామీణ ప్రాంత విద్యార్థులుగా సంతోషించారని అన్నారు. ఏపీపీఎస్సీ ప్రకటించిన ప్రకారం పరీక్షా విధానం సిలబస్ ప్రకారం కోచింగ్ సెంటర్లు విద్యార్థులకు కోచింగ్ కూడా ప్రారంభించారని, అయితే తీరా నోటిఫికేషన్ వచ్చే ఒకరోజు ముందు చావు కబురు చల్లగా చెప్పినట్లు పాత సిలబస్ పాత పరీక్షా విధానం ప్రకారమే ఉంటుందని ప్రకటించి నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. దీంతో వేలాదిమంది అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి, ఆందోళనకు గురి అయ్యారని కనీసం నాలుగు నెలల సమయం కూడా ఇవ్వలేదని కొత్త సిలబస్ ప్రకారం సన్నద్ధం అయ్యారని, కానీ పాత పద్ధతిలోనే పరీక్ష నిర్వహిస్తామని అనడంతో అభ్యర్థులు అయోమయ పరిస్థితికి గురయ్యారన్నారు. సిలబస్ పూర్తిగా ఒకసారి చదవటానికి కనీసం ఆరు నెలలు పడుతుందని ఏపీపీఎస్సీ క్రమబద్ధంగా నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు వస్తుందా? రాదా? అన్న అపనమ్మకంతో అభ్యర్థులు ఉన్నారని అన్నారు. కోచింగ్ సెంటర్లలో అన్ని పనులు వదులుకొని సన్నద్ధం అయ్యే ఆర్థిక స్తోమతలేని పేద మధ్యతరగతి విద్యార్థులే ఎక్కువగా ఉన్నారని, యూపీఎస్సీ ప్రతి సంవత్సరం క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు జారీ చేస్తుందని, అదే పద్ధతిలో పరీక్షలు నిర్వహిస్తోందని అలాంటి పరిస్థితి ఏపీపీఎస్సీ చేయలేదని అన్నారు. విద్యార్థులకు ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రాథమిక పరీక్షకు సన్నద్ధం కావడానికి మరో మూడు నెలలు సమయం ఇవ్వాలని కోరారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల ఆధారంగా కొందరు కాంట్రాక్టర్లు వాటి పనులు పూర్తి చేస్తున్నా ఇంజనీరింగ్ విభాగంలో బిల్లులను అప్‌లోడ్ చేసే ఉద్యోగులు కరువయ్యారని, శ్రీనివాస కాంట్రాక్ట్ వర్క్స్‌కు చెందిన సుమారు 40 బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని వైఎస్సీపీ 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి పరిస్థితి నెలకొందని, అందువల్లే పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని, వెంటనే ఆ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న ఈ అంశాన్ని పరిశీలించి మరోసారి ఫిర్యాదులు రాకుండా చూస్తానని మామీ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించారు. సమావేశానికి ఛైర్‌పర్సన్ తాడిబో యిన రాధిక అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభంలో నూతన బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ శేషన్నను సభ్యులకు పరిచ యం చేశారు. అందరికి అందుబాటులో ఉంటానని, అందరి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని కమీషనర్ తెలిపారు. 33వ వార్డు కౌన్సి లర్ మొఘల్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ తన వార్డులోని షేక్ షమీమ్‌కు ఇళ్ళ స్థలం మంజూరు అయినా ఇంత వరకు ఎక్కడ వచ్చిందో సచివాలయ ఉద్యోగులు చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో అనేక లోపాలున్నాయని, ప్రజ లకు సకాలంలో నీటిని ఎందుకు అందించలేకపోతున్నామని ప్రశ్నించారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించారు. వెంటనే అత్యవసర సమావేశాన్ని నిర్వహించి అయిదు అంశాలు ఆమోదించారు. వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, ఎంఐఎం కె. నాగమల్లేశ్వరావు, అనూష, పలువురు కౌన్సి లర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరుకార్పొరేషన్: 'రాబోయే ఎన్నికల్లో ఏ ఒక్క ఓటును మిస్ కానివ్వద్దు, ఒక్క ఓటు కూడా ప్రత్యర్థికి పడకుండా కాపాడుకుందాం..' అని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని అన్నారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్‌తో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేతల పరిచయ కార్యక్రమాన్ని ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఏర్పాటు చేసారు. ఈ నియోజక వర్గానికి నాయకులు ఎంత మంది మారినా, పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కార్యకర్తలకు, నాయకులకు, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్రకి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి ఎన్నో అరాచకాలను చూసి తట్టుకోలేకే తాను రాజకీయాల్లోకి వచ్చానని, రాష్ట్రంలో అనుకోనిది ఏదైనా జరిగితే, ఈ రాష్ట్రాన్ని మరెవ్వరూ కాపాడలేరని సూచించారు.

పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తాను - కోవెలమూడి రవీంద్ర

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు కుల సమీకరణలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు తనకు టికెట్ ఇవ్వటం లేదని చెప్పారని, అధినేత నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని కోవెలమూడి రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేసారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ మానవత్వం, సేవ విలువ తెలిసిన పెమ్మసాని లాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం చాలా అరుదుగా చూస్తుంటామని అన్నారు. మరో 48 రోజులు ఎన్నికలకు సమయం ఉందని, టీడీపీ విజయానికి నాయ కులు, కార్యకర్తలు దోహదపడాలని కోరారు. తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, నగర టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ, మద్దిరాల మ్యాని పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన నూరమ్మ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బీఆర్ స్టేడి యం అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి శాప్, జీఎంసీ ఇంజనీ రింగ్ అధికారులు సమన్వయంతో నిర్దేశిత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం బీఆర్ స్టేడియంలో జరుగు తున్న అభివృద్ధి పనులను తూర్పు నియోజకవర్గ వైఎస్సీపీ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, పలువురు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ కీర్తి చేకూరి, సమన్వయకర్త నూరి ఫాతిమా తొలుత స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్, గ్యాలరీ మరమత్తులు, డ్రైన్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై శాప్ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం తరువాత నగరంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తయితే తూర్పు నియోజక వర్గంలోని ప్రజలకు అత్యుత్తమ వసతులతో కూడిన స్టేడియం అందుబాటులోకి వచ్చినట్లేనని అన్నారు. మార్చి 15 నాటికి గ్రౌండ్ పనులు, 25 నాటికి గ్యాలరీ పనులు పూర్తయ్యేలా పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో శాప్ ఈఈ సిద్దయ్య, జీఎంసీ ఈఈ కోటేశ్వరరావు, డీఎస్‌డీఓ వెంకటేశ్వరరావు, డిఈఈ శ్రీధర్, ఏఈ సునీల్ కుమార్, రాంబాబు, స్థానిక కార్పొరేటర్ మీరావలి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్లకు ఎంపీ,ఎమ్మెల్యేలు సీట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యతలో భాగంగా చట్టసభలలో మా హక్కుల కొరకు పోరాడేందుకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా అవకాశం కల్పించాలని, ప్రాధాన్యత ఇవ్వని రాజకీయ పార్టీలకు వడ్డెర్లు దూరంగా ఉంటారని రాష్ట్ర వడ్డెర సంఘ సమావేశం తీర్మానించింది. వడ్డెర రాజకీయ భవిష్యత్ కార్యాచరణకై గురువారం స్థానిక అరండల్ పేటలోని ఓ హోటల్ నందు వడ్డెర సంఘం నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం బత్తుల వెంకటేష్ ఆధ్వర్యంలో చల్లా పుల్లారావు అధ్యక్షతన జరిగింది. వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవుళ్ళ మురళి, వడ్డెర సంఘం నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ బత్తుల వెంకటేష్, మల్లెల జయరామ్, బ.వేణుగోపాల్, పల్లపు జయచంద్ర మోహన్, దేవళ్ళ వెంకట్, మల్లికార్జునరావు తదితరులు మాట్లాడుతూ సుమారుగా 35 లక్షలు ఓటర్లుగా ఉన్న వడ్డెరలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాల న్నారు. వడ్డెరలకు అవకాశం ఉన్న గుంటూరు పశ్చిమ, గురజాల, పుట్టపర్తి, కావలి అసెంబ్లీ సీట్లను, నరసరావుపేట, హిందూపూర్ ఎంపీ సీట్లను వడ్డెరలకే కేటాయించాలని కోరారు.

కార్మికుల నిరసన

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్ర ప్రభుత్వం జీవోనెం.1214 రద్దు చేయా లని, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల చట్టం 1996కు అనుగు ణంగా తెచ్చిన సంక్షేమ బోర్డ్ పథకాలను అమలు చేయాలని కోరుతూ అన్నాబత్తుని పురవేదిక వద్ద గురువారం రాడ్ బెండింగ్, సెంట్రింగ్ కార్మికుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ 1996లో కేంద్రప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం సరికాదని, రెండువేల కోట్ల రూపాయలను ప్రభుత్వం అవసరాలకు మళ్లించడం అన్యాయమని విమ ర్శించారు. సీఐటీ యూసీ జిల్లా నాయకులు కొల్లిపర బాబూప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రామారావు ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర–శింగరాయకొండ : కామ్రేడ్ రామారావు ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ కె నాంచారులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని బాలిరెడ్డి నగర్‌లో అఖిలభారత రైతు కూలీ సంఘం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కామ్రేడ్ కె రామారావు సంతాపసభ జరిగింది. రామారావు చిత్రపటానికి కె నాంచారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాంచారులు మాట్లాడుతూ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రామారావు ఫిబ్రవరి 19న హైదరాబాదులో మరణించారని, ఆయన మరణం విప్లవఉద్యమానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కె బ్రహ్మయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మేధో శక్తిని పెంపొందించేందుకే సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : విద్యార్థుల మేధో శక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ ఉయ్యూరు వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని స్థానిక అల ఫిత్ర ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ డే అండ్ ఎగ్జిబిషన్‌ను ఎంఈఓ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే వినూత్నమైన ఆలోచనతో ఉపాధ్యాయుల యొక్క సలహాతో నూతన సాంకేతిక పరిజ్ఞానం తగ్గట్టుగా ప్రయోగాలు చేయాలని కోరారు. విద్యార్థుల్లో పరిశోధనా పటిమను, ఆవిష్కరణాభిలాషను, సైన్సు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభివృద్ధి కలిగించి వారిలో సృజనాత్మకత ఆలోచనలు రేకెత్తించే విధంగా ప్రాజెక్టులు విద్యార్థులు చేశారని ఎంఈఓ ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అబులు సేన్, పాఠశాల డైరెక్టర్ షేక్ ఫిరోజ్ బాషా, జైనులారా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితునికి వేగేశన ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని లంక కాల్వకట్ట గ్రామానికి చెందిన గోశాని సాంబయ్య ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురికాగా భాధితునికి నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభ... దద్దరిల్లిన తాడేపల్లి ప్యాలెస్

- మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : టీడీపీ, జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని ఇన్‌ఛార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తాడేపల్లిగూడెం సభను గురించి మాలకొండయ్య మాట్లాడుతూ వైకాపా దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టీడీపీ, జనసేన పార్టీలు చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసమో, అధికారం కోసమో కాదని ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపారన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పెట్టుకున్న కూటమి ఇదని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు ఆదరించాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికం అయ్యాయన్నారు. వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమవిహారి పారిపోయాడని తెలిపారు. పులివెందులలో కూడా జగన్ రెడ్డికి ఓటమి తప్పదన్నారు. టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్, టీడీపీ విన్నింగ్, వైకాపా లూసింగ్ అని అన్నారు.

వరికపూడిశెలకు నిధులు కేటాయించాలి

- సీపీఐ సీనియర్ నాయకులు చెన్నయ్య

విశాలాంధ్ర–పుల్లలచెరువు : వరికపూడిశెలకు రాష్ట్రప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ సీపీఐ సీనియర్ నాయకులు టి.సి.హెచ్. చెన్నయ్య డిమాండ్ చేశారు. వరికపూడిశెలపై వామపక్షాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు ఎంత అవసరమో, వరికపూడిశెల ప్రాజెక్ట్ కూడా అంతే అవసరమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మండలంలోని ముటుకుల, శతకోడు, మర్రివేముల ప్రాంత ప్రజలకు పదివేల ఎకరాలకు తాగు, సాగు నీరు అందుతుందని ఆయన అన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ కు శంకుస్థాపనలు తప్పితే, నిధులు మంజూరు చేసి, ప్రారంభించిన దాఖలాలు లేవు. నిధులు మంజూరుచేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పటం తప్పితే, నిధులు మంజూరు చేయలేదన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం పార్టీలకతీతంగా పోరాడాల్సి ఉందన్నారు. ప్రభుత్వ పెద్దలకు ఓట్లు, సీట్లు, ఎన్నికలు తప్పితే ప్రాజెక్ట్‌లను పూర్తి చేద్దామన్న ధ్యాసలేదన్నారు. సీపీఐ, సీపీఎంల పోరాట ఫలితంగానే వెలుగొండ నిర్మాణంలో కదలిక వచ్చిందన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి కాకుండా, నీళ్లు రాకుండా ఆప్రాజెక్టును జాతికి అంకితం చెయ్యడమేమిటని ఆయన ప్రశ్నించారు. పథకాలకు బటన్ నొక్కడం తప్పితే భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రాజెక్ట్‌లకు సీఎం బటన్ నొక్కడం లేదన్నారు. పోరాటాలు చేసైనా ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరు చేయించుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పోరాటాలకు సీపీఐ ఎప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు. వినుకొండ సీపీఎం నాయకులు హనుమంత రెడ్డి మాట్లాడుతూ, వారికపూడి సెల ప్రాజెక్ట్ వల్ల మాచర్ల, వినుకొండ గురజాల, దుర్గి, వెల్దుర్తి, కారంపూడి, బొల్లాపల్లి, పుల్లలచేరువు మండలాలకు తాగు, సాగు నీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 1లక్షా 30వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం పార్టీలకతీతంగా పోరాడాలన్నారు. భూగర్భజలాలు అడుగంటడంతో 1300 అడుగులకు బోరు వేసినా నీళ్లు పడే అవకాశం లేదన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేయడం తప్పితే నిధుల మంజూరు కాలేదన్నారు. గతంలో అటవీ అను మతులు లేవని కానీ ఇప్పుడు పర్యా వరణ, అటవీ అనుమతులు లభించా యని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ను నిధుల మంజూరుకు అన్ని పార్టీలు, ప్రజలు ఉద్యమించా లన్నారు. పల్నాడుజిల్లా శిరిగిరిపాడు గ్రామానికి చెందిన పలనాటి. శ్రీని వాసులు ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యేంత వరకు దీక్ష చేయడం మంచి పరిణామమన్నారు. ఆయన లాగే అందరూ ఈ ప్రాజెక్ట్ నిర్మాణంకోసం పోరాటం సాగించాలన్నారు. ఈ ప్రాజెక్టుకు 3500 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రఫీ, బొజ్జా. వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి జి.విగురునాథం, జి.శ్రీనివాసాచారి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో ఇందిరా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర–మార్కాపురం : ఎస్ఎస్‌బి ఫిజికల్ ఇన్‌స్టిట్యూషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో ఇందిరా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలవడంతో క్రీడాస్ఫూర్తితో ప్రదర్శించబడింది. గత నెల 27, 28 తేదీలలో ప్రతిష్టాత్మకమైన మార్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత్ పాఠశాల గ్రౌండ్ బాయ్స్ హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో పాల్గొన్న జట్లు అద్భుతమైన విజయాలు సాధించాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జట్ల నుండి గట్టి పోటీ మధ్య, ఇందిరా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు అసాధారణమైన ప్రతిభను జట్టు ప్రదర్శించారు. దీంతో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. మార్కాపూర్‌లోని ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయం, శ్రేష్ఠత పట్ల వారి నిబద్ధతను, విద్యావేత్తలకు మించి రాణించగల సామర్థ్యాన్ని ప్రతిబింబి స్తుంది.

పొరుల కొనుగోలు శక్తి పెంచిన సీఎం జగన్

వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల : పౌరుల కొనుగోలు శక్తి పెరిగేలా, మహిళలు ఆర్థికంగా పెరిగే విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన కొనసాగించారని వైఎస్సార్సిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఈపూరుపాలెం గ్రామ పంచాయితీ సచివాలయం–1,3 గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ కరోన లాంటి కష్టసమయంలో ప్రతి ఇంటిని సంక్షేమ పథకాలు ద్వారా ప్రభుత్వం అందుకుందన్నారు. మనకు మంచి చేసే నాయకున్నే మళ్ళీ ఎన్నుకోవాలని, రాబోయే ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలవాలన్నారు. తదనంతరం లబ్ధిదారులతో కలిసి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, ఏపీఎం సుబ్బారావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, బిట్రా శ్రీనివాసరావు, ముట్టే శేషు, బోయిన కేశవులు, బుర్ల మురళీకృష్ణ, శీలం వెంకటేశ్వర్లు, బక్కా అద్దంకి రెడ్డి, షేక్ మస్తాన్, తేళ్ల రాంబాబు, కొమ్మనబోయిన గవాస్కర్, మేడ వెంకట్రావు, కొండవీటి శ్రీను, పాలపర్తి నాగేశ్వరరావు, షేక్ సత్తార్, దివి జయరాం, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణ పనులను ఎమ్మెల్యే అన్నా పరిశీలన

విశాలాంధ్ర–మార్కాపురం : పట్టణంలోని కంభం బస్టాండ్ సెంటర్లో రూ. 2 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న షాదీఖానా పనులను పరిశీలించేందుకు వచ్చిన మార్కాపురం నియోజక వర్గ వైసీపీ ఇన్‌ఛార్జి , గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు శాలువ కప్పి సన్మానించిన వైసీపీ రాష్ట్ర సెక్రటరి, ఏఎంసి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషిర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు డాక్టర్ సయ్యద్ మక్బూల్ భాషా, వైసీపీ నాయకులు పి ఎల్ పి యాదవ్, కౌన్సిలర్ ఎం సిరాజ్ బేగ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల గురించి ఎమ్మెల్యే అన్నాకు కాంట్రాక్టర్ భీమవరం వెంకటేశ్వరరెడ్డి మ్యాప్ ద్వారా వివరించారు. షాదిఖాన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్ భీమవరం వెంకటేశ్వరరెడ్డిని ఆదేశించారు.

కార్యదర్శిపై పంచాయతీ సిబ్బంది ఫిర్యాదు

విశాలాంధ్ర–నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు పంచాయతీ కార్యదర్శి హరిబాబుపై ఆ పంచాయతీ సిబ్బంది కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి హరిబాబు సిబ్బందిని అసభ్య దూషించడం, పనిలో జోక్యం చేసుకొని నిబంధనలు ఉల్లంఘించాలని ఒత్తిడి చేస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. మ్యారేజ్ సర్టిఫికెట్ల మంజూరులోనూ ఈ విధంగా ఒత్తిడి చేస్తున్నారన్నారు. మరుగుదొడ్డికి వెళ్లి డోర్ వేసుకోవడం లేదని సదరు ఫిర్యాదులో సిబ్బంది పేర్కొన్నారు. దీనిపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.